క్లుప్తంగా

కుటుంబ నియంత్రణ పాటించాలి



ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది

ఇల్లెందు: అధిక జనాభా వల్ల అనర్థాలు, ఇద్దరు పిల్లలు ముద్దు – అంతకు మించి వద్దు.. ప్రపంచ జనాభా నియంత్రణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మంగళవారం పట్టణంలో ప్రభుత్వాస్పత్రి నుంచి జగదాంబా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 20న పిల్లలకు నట్టల నివారణ మందు అందించటం జరుగుతుందని, పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో మందు అందించేందుకు తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డాక్టర్‌లు శిరీష్ కుమార్, హర్షవర్ధన్, సింధు, హర్ష, బన్సీలాల్, కవిత, మురళీకృష్ణ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

చెరువును తలపిస్తున్న పాఠశాల ఆవరణ



పాఠశాల ఆవరణంలో నిలిచిన వర్షపు నీరు

జూలూరుపాడు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణం వర్షపు నీరు నిలిచి చెరువును తలపిస్తోంది. మంగళవారం కురిసిన వర్షానికి వరదనీటితో నిండిపోవడంతో విద్యార్థులు అవస్థలు పడ్డారు. అదే విధంగా శిథిలావస్థ భవనంలో తరగతులు జరుగుతుండటంతో విద్యార్థులు భయపడుతున్నారు. మన ఊరు–మన బడి కార్యక్రమం కింద మంజూరైన అదనపు తరగతి గదుల పనులు పూర్తి అయినప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. పాఠశాల ఆవరణంలో ఎక్కడ పడితే అక్కడ ఇటుకలు, రాళ్లు, కంకర ప్రమాదకరంగా ఉంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జూలూరుపాడు: వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్‌ను మంగళవారం మున్నూరుకాపు సంఘం నాయకులు కలిశారు. సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. మాట్లాడుతూ.. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రతి ఏడాది రూ.500 కోట్లు కార్పొరేషన్‌కు కేటాయించాలని, విద్యార్థుల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో హాస్టల్ భవనాలు నిర్మించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టి తీసుకెళ్తానని, తన వంతు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే ఇచ్చారు. కార్యక్రమంలో బాపట్ల మురళీ, చౌడం నరసింహారావు, రాంశెట్టి రాంబాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హక్కులను కాపాడుకుందాం..

రౌండ్ టేబుల్ సమావేశంలో గిరిజనేతరులు



సమావేశానికి హాజరైన గిరిజనేతరులు

ఇల్లెందు: ఏజెన్సీలో గిరిజనులతో కలిసి మెలిసి సహజీవనం సాగిస్తున్న గిరిజనేతరులకు భారత రాజ్యాంగం ప్రకారం జీవించే హక్కును కూడా కోల్పోతున్నారని, కేవలం ఓటు హక్కుకే పరిమితం అవుతున్నారని, కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని దుస్థితిలో వారి జీవనం మారిందని అఖిల పక్ష రాజకీయ పార్టీలు అభిప్రాయపడ్డాయి. మంగళవారం ఇల్లెందులోని మార్కెట్ యార్డులో 'గిరిజనేతర హక్కుల పోరాట ఐక్య వేదిక' ఆధ్వర్యంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలతో జరిగిన సమావేశంలో సీపీఐ, సీపీఎం, ఎన్డీ, ప్రజాపంథా, టీడీపీ, సీపీఐ, బీఆర్ఎస్, బీఎస్పీల నాయకులు బంధం నాగయ్య, దేవరకొండ శంకర్, ఉడత ఐలయ్య, ఆలేటి కిరణ్, ముద్రగడ వంశీ, తుపాకుల నాగేశ్వరరావు, పాడుగు నర్సింహారావు, రాయల శ్రీనివాసరావు, సిలివేరు సత్యనారాయణ, పులిగళ్ల మాధవరావు, కొత్త వెంకటేశ్వర్లు, లక్కినేని సురేందర్, ఎం.రమేష్ మాట్లాడారు. మూడు తరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు ఎలాంటి హక్కులు లేకుండా పోయాయని వాపోయారు. ఈ నెల 13న కులసంఘాల ప్రతినిధులతో సమావేశం, 20న భారీ ర్యాలీ నిర్వహించాలని తీర్మానించారు. మండల స్టీరింగ్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా జనగం కోటేశ్వరరావు, మోడెం వెంకన్న, మంచె రమేష్, శ్రీరాం కోటయ్య, తుడుంబాబు, చార్లీ, బండారీ సత్యం, కోడి మల్లయ్య, లింగన్న, పోటు రవి, గాదె వెంకటేశ్వర్లు, బండారి నాగేశ్వరరావు, మంద కుమార్, హరిప్రసాద్ యాదవ్, నిట్లా భాస్కర్, సృజన్‌కుమార్ పాల్గొన్నారు.

సమష్టి పోరాటాలకు సిద్ధం కండి..



మాట్లాడుతున్న నరాటి ప్రసాద్

సింగరేణి(కొత్తగూడెం): సమష్టి పోరాటాలతో కనీస వేతనాలు, చట్టబద్ధ హక్కులు సాధించుకుందామని, ఐసీడీఎస్ వ్యవస్థ నిర్వీర్యం చేసే కుట్రలను తిప్పికొట్టాలని, ప్రభుత్వ పథకాల ప్రచారం కోసం అంగన్‌వాడీ సిబ్బందిని పావులుగా వాడుకుంటున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అంగన్‌వాడీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శేషగిరి భవన్‌లో జరిగిన అంగన్‌వాడీ, హెల్పర్ల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లకు ఆయాలకు వరాల జల్లు కురిపించడంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సరిపెట్టుకున్నారని, ఎక్కడా వాటిని అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. వర్కర్‌గా ఉన్న పేరును టీచర్ మార్చు చేశారే తపవ ఏ హామీ నెరవేర్చ లేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకా ల ప్రచారంలో, జనాభా లెక్కల సేకరణ, ఎన్నికల విధులు అప్పగిస్తూ అందుకు తగిన విధంగా వేతనాలు, అలవెన్సులు, అమలు చేయటం లేదని, ప్రభుత్వ పథకాల ప్రచారంలో సిబ్బంది పావులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల సమస్య మీద ఈనెల 22, 28 తేదీల్లో కరీంనగర్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో తృతీయ మహాసభలను నిర్వహించనున్నామని ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, పెన్షన్, గ్రాట్యుటీ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గోనె మణి, రెడ్డి అరుణ, మల్లికార్జున్, చిన్నారి, ఇందిర, సునీత, గోపమ్మ, రమాదేవి, వసంత, సుజాత, మ మత, ప్రమీల, కనకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు ర్యాలీకి మద్దతు



మాట్లాడుతున్న రాజేష్

చుంచుపల్లి: తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ యూనియన్ జిల్లా యూనిట్ జనరల్ బాడీ సమావేశం మంగళవారం జెడ్పీ మీటింగ్ హాల్‌లో అధ్యక్షుడు ఎం.రాజేష్ అధ్యక్షతన నిర్వహించారు. కంట్రిబ్యూషన్ పెన్షన్ సీపీఎస్‌ను రద్దు చేయాలని ఈ నెల 19న జిల్లాకు వచ్చే ర్యాలీకి మద్దతు తెలపాలని తీర్మానం చేశారు. జిల్లా అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ.. పర్యవేక్షకులకు గెజిటెడ్ హోదా కల్పించాలని, ఉద్యోగులు ప్రమోషన్లు కల్పించాలని, టైపిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

టేకులపల్లి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేందుకు 33 జిల్లాల గుండా ఓపీఎస్ సాధన కోసం జరుగుతున్న సంకల్ప రథ యాత్రకు టీఎస్‌టీటీఎఫ్ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ రమేష్ బాబు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం రథయాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. మాట్లాడుతూ.. జోగులాంబ గద్వాల్ జిల్లా ఆలంపూర్‌లో ఈనెల 16న రథ యాత్ర ప్రారంభం అవుతుందని 19న కొత్తగూడెం జిల్లాలో అడుగు పెడుతుందని తెలిపారు.

విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా



కొత్తగూడెంరూరల్: విద్యుత్‌శాఖ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

కొత్తగూడెంరూరల్: విద్యుత్ సంస్థలో కొంతకాలంగా వేతనాలు ఆలస్యం అవడం వల్ల ఉద్యోగులు, కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం డివిజన్ విద్యుత్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేశారు. జిల్లా అధ్యక్షుడు కొలగాని రమేష్ మాట్లాడుతూ.. విద్యుత్ అధికారులు, కార్మికులు 24 గంటలు కష్టపడి విద్యుత్ సరఫరా చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని, దీంతో విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు కుటుంబాలను పోషించుకోవటం కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కొట్టి వెంకటేశ్వర్లు, పులి గణేష్‌బాబు, వెంకన్న, టి.రవికుమార్, జి.రాధాకృష్ణ, రవితేజ, ఆనంద్‌రెడ్డి, నరసింహారావు, కొండల్, అక్రమ్, నాగేంద్రకుమార్, ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

ఓటర్ల దరఖాస్తులు పరిశీలన



పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారులు

పాల్వంచరూరల్: నూతనంగా ఓటు హక్కు కోసం చేసుకున్న దరఖాస్తులు, ఓటర్ల జాబితాలో తొలగించిన పేర్లను, చిరునామాల మార్పులు, చేర్పులను జిల్లా ప్రత్యేక ఎన్నికల అధికారులు తహసీల్దార్ పుల్లయ్య, డిప్యూటీ తహసీల్దార్ కోటేశ్వరరావులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో పరిశీలించారు. అధికారులతోపాటు పాల్వంచ తహసీల్దార్ రంగాప్రసాద్, బీఎల్‌ఓలు కూడా కార్యాలయంలో దరఖాస్తులను పరిశీలించారు. కాగా కార్యాలయం ఆవరణంలో ఓటర్ల దరఖాస్తులను బీఎల్‌ఓలు కూర్చుని పరిశీలించడంతో కార్యాలయంలో ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చిన ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగింది.

సెంట్రల్ లైటింగ్ ఏది..?



డివైడర్‌పై స్తంభాలు

సుజాతనగర్: సుజాతనగర్‌లో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వెలుగులకు ఇంతవరకూ మోక్షం కలగడం లేదు. సీడీపీ (నియోజకవర్గ అభివృద్ధి నిధులు) రూ.38 లక్షల నిధులతో డివైడర్ల మధ్యలో 1.4 కిలోమీటర్ల మేర సుమారు 27 మీటర్లకు ఒక్కటి చొప్పున మొత్తం 27 స్తంభాలను ఏర్పాటు చేసి లైట్లను కూడా అమర్చారు. ఈ పనులు పూర్తి చేసి నాలుగు నెలలు అవుతున్నా ఇంతవరకు లైట్లను మాత్రం వెలిగించడం లేదు. రాత్రి సమయాల్లో రోడ్డుపై ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు.

స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెంలోని గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కొత్తగూడెంలో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసంస్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.రాజేశ్వరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈనెల 20వ తేదీలోగా కళాశాలకు వచ్చి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వివరాలకు 8106257520 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీ

పాల్వంచరూరల్: పునుకుల, రాజాపురం, మొండికట్ట గ్రామాల్లోని ఫర్టిలైజర్, ఎరువులు, విత్తనాల దుకాణాలను మంగళవారం వ్యవసాయశాఖ అధికారి శంకర్, రూరల్ ఎస్ఐ ఎం.శ్రీనివాస్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో రికార్డులు, బిల్లు పుస్తకాలను తనిఖీ చేశారు. నాసికరం విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని దుకాణదారులను హెచ్చరించారు.

రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా మంగళవారం డైరెక్టర్ ఎస్.బలరామ్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఉద్యోగ విరమణ తర్వాత ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు నెలనెలా మందుల కోసం కొత్తగూడెం వచ్చేందుకు ఇబ్బంది పడుతున్నాట్లు తెలిపారు. ఈ మేరకు మందులను కంపెనీ జాబితాలో ఉన్న ఆస్పత్రుల్లో ఇచ్చేలా చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పవన్‌కుమార్, బూర్ల లక్ష్మీనారాయణ, మంద రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

జూలూరుపాడు: కొత్తగూడెం సహాయ షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి (ఏఎస్సీ డీఓ) డీఓ లక్ష్మారావు మంగళవారం స్థానిక ఎస్సీ హాస్టల్‌ను సందర్శించారు. రికార్డులు పరిశీలించారు. అనంతరం హాస్టల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగ్‌లు, బెడ్ షీట్, కార్పెట్, స్టీల్ ప్లేట్, గ్లాస్‌లను అందజేశారు.

మాక్ ఎలక్షన్లు

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలంలోని త్రివేణి పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికల మీద అవగాహన కల్పించేందుకు మంగళవారం మాక్ ఎలక్షన్లు నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సింగ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకోవటం ఎంతో ముఖ్యమన్నారు. కార్యక్రమంలో సీఆర్‌ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ వైవీ సురేష్, సౌజన్య, క్యాంప్ ఇన్‌చార్జ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌సీలో ఆడిట్

జూలూరుపాడు: స్థానిక మండల వనరుల కేంద్రం (ఎంఆర్‌సీ) కార్యాలయంలో మంగళవారం ఆడిట్ జరిగింది. ఆడిటర్స్ శ్రీహరి, కార్తీక్‌లు మండలంలోని పాఠశాలలకు చెందిన వివిధ రకాల గ్రాంట్స్‌పై ఆడిట్ నిర్వహించారు. కార్యక్రమంలో జూలూరుపాడు, పడమటనర్సాపురం, కాకర్ల, గుండెపుడి, పాపకొల్లు హైస్కూల్ హెచ్ఎంలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

పాల్వంచరూరల్: సోములగూడెం గ్రామపంచాయతీ కమ్మరిగూడెం గ్రామాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ మాట్లాడుతూ.. గ్రామంలో మిషన్ భగీరథ తాగునీళ్లు రావడం లేదు, బోర్లలో కూడా నీళ్లు సక్రమంగా రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. వీధిలైట్లు కూడా వెలగడం లేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాపా శ్రీనివాస్, మధు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి



ఇల్లెందు: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పోడు రైతులు



ఇల్లెందురూరల్: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఇల్లెందు: ఏజెన్సీలో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పోడు సాగుదారుల భూములకు పట్టాలు ఇవ్వాలని ఎన్డీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు డిమాండ్ చేశారు. మంగళవారం ఇల్లెందులోని గోవింద్ సెంటర్ నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి క్యాంపు ఆఫీస్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మధు మాట్లాడుతూ.. దళిత కుటుంబానికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరారు. కొందరు స్వార్థపరులు, పెత్తందారులు అధికార పార్టీ ముసుగులో ఉంటూనే పోడు పట్టాల పేరుతో కులాల మధ్య వైరుధ్యాలు సృష్టించి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో యాకయ్య, తుపాకుల నాగేశ్వరరావు, నందగిరి వెంకటేశ్వర్లు, గుగులోతు సక్రు, పాడుగు నర్సింహారావు, సూర్నబాక నాగేశ్వరరావు, చింత ఉదయ్, కల్తీ వెంకటేశ్వర్లు, ఎట్టి నర్సింహారావు, తోడేటి నాగేశ్వరరావు, చింత నర్సింహారావు, పూనెం కోటయ్య, మాంగ్య, కృష్ణ, సంతు, శ్రీను, రజిత, సరోజిని, కోటమ్మ, రామచంద్రు, ధర్మపురి శ్రీను, వేంపల్లి వెంకటేశ్వర్లు, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: పోడు భూములు సాగు చేసుకున్న రైతులందరికీ పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు మంగళవారం తహసీల్దార్ కృష్ణవేణికి వినతిపత్రం అందజేశారు. మోహన్‌రావు అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో సీపీఎం మండల నాయకులు ఆలేటి కిరణ్ మాట్లాడుతూ.. పోడు భూములకు దరఖాస్తులు స్వీకరిస్తున్న సమయంలో ప్రతిరైతుకు పట్టాలు ఇస్తామని ప్రకటించిన సీఎం కేసీఆర్ ఆచరణలో విఫలమయ్యారని ఆరోపించారు. సురేష్, స్రవంతి, రాణి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు అందని వేతనాలు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలోని వివిధ విభాగాలలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్టర్ ప్రతినెల 7వ తేదీ లోపు వేతనాలు వేయాలని లేదంటే ప్రిన్సిపల్ ఎంప్లాయర్‌గా సింగరేణి యాజమాన్యం బాధ్యత వహించి అదేరోజు వేతనాలు అందజేయాలని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సింగరేణి యాజమాన్యానికి గతంలో ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఈనెల కొత్తగూడెం ఏరియా పరిధిలోని రామవరం సివిక్ కార్మికులకు వేతనాలు ఇవ్వలేదని కార్మికులు వాపోయారు. ఈ మేరకు మంగళవారం కార్మికులు మాట్లాడుతూ.. నెలంతా ఏరియాలోని కాలువలు శుభ్రం చేసి, ఎండనక, వాననక, కాంట్రాక్టర్ చెప్పిన పనులు ఏరోజుకు ఆరోజు పనులు చేస్తున్నా వేతనాలు సకాలంలో చెల్లించకపోవడం సరైంది కాదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్, యాజమాన్యం స్పందించి సకాలంలో వేతనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించండి



సింగరేణి(కొత్తగూడెం): మాట్లాడుతున్న ప్రసాద్



ఇల్లెందురూరల్: మాట్లాడుతున్న అబ్దుల్ నబీ

సింగరేణి(కొత్తగూడెం): ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమను దోచుకుంటోందని, సమ్మెకు ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ అన్నారు. కనీస వేతనాలు, చట్టబద్ధ హక్కులు అమలు సాధనకై మధ్యాహ్న భోజన కార్మికులు వంటా వార్పును పక్కన పెట్టి బస్టాండ్ సెంటర్‌లో చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారంకు రెండో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సంఘీభావం తెలిపిన ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నరాటి ప్రసాద్, విజయలక్ష్మి, పుష్పావతి, ప్రభావతి, మంగా వెంకటలక్ష్మి, గడ్డంరాధ, ఇందిరా, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో వర్కర్లు చేస్తున్న టోకెన్ సమ్మె మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. ఎంఈఓ కార్యాలయం ఎదుట దీక్షను సందర్శించిన సీఐటీయూ నాయకులు అబ్దుల్ నబీ, సుల్తానా మాట్లాడుతూ.. గతంలో సీఎం కేసీఆర్ ప్రకటించిన విధంగా వర్కర్లకు నెలకు రూ.2వేలు ఎరియర్స్, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కనకమ్మ, కుమారి, సరిత, మాధవి, యాదమ్మ, లక్ష్మి, భద్రమ్మ, స్వరూప, వసంత పాల్గొన్నారు.

టేకులపల్లి: మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, మెనూ చార్జీలు తగ్గించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 10న ప్రారంభమైన మధ్యాహ్న భోజన కార్మికుల టోకెన్ సమ్మె మంగళవారానికి రెండో రోజుకు చేరింది. సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్బు నబీ సందర్శించి మాట్లాడారు. కడుదుల వీరన్న, ఈసం రాణి, విజయలక్ష్మి, సువర్ణ, సోనాలి, నాగలక్ష్మి, భద్రమ్మ, పాట్టెమ్మ పాల్గొన్నారు.

పాడిపంటలు సమృద్ధిగా పండాలి

వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని, ప్రజలు క్షేమంగా ఉండాలని గిరిజనులు ప్రతిఏటా ఆషాఢమాసంలో నిర్వహించే సీత్లా(దాటుడు) పండగను మంగళవారం కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో ఘనంగా జరుపుకున్నారు. గ్రామ పొలిమేర వద్ద గిరిజనుల ఆరాధ్య దేవతలు ఏడుగురిని, ఎదురుగా లుంకడియా ప్రతిమలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. డప్పు చప్పుళ్లతో మహిళలు, యువతులు, చిన్నారులు నృత్యాలు చేసుకుంటూ దేవతలకు నానబెట్టిన జొన్నలు, పప్పు, శనగలు, గుగ్గిళ్లు నైవేద్యంగా సమర్పించారు. బలిహరణ ఇచ్చిన మేకలు, గొర్రెలు, కోళ్ల పేగులను నేలపై పరిచి వాటిపై నుంచి పశువులను దాటించి మొక్కులు చెల్లించుకున్నారు. తండాల్లో సందడి నెలకొంది. – సాక్షి నెట్‌వర్క్



సుజాతనగర్: నైవేద్యం సమర్పిస్తున్న భక్తులు



టేకులపల్లి: మొక్కంపాడులో బలిచ్చిన మేకల పేగులపై నుంచి పశువులను దాటిస్తున్న దృశ్యం



పాల్వంచరూరల్: కేశవాపురంలో...



జూలూరుపాడు: సీత్లా భవానీకి పూజలు



ఇల్లెందురూరల్: సీత్లామాతకు పూజ చేస్తున్న మహిళ



పాల్వంచరూరల్: కోడిపుంజుల వాగులో..



టేకులపల్లి: బావోజీ తండాలో..

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆరో రోజు మంగళవారం కొనసాగింది. అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు ఇచ్చి నరసన తెలిపారు. వీరికి సీఐటీయూ, సీపీఐ నాయకులు సంఘీభావం ప్రకటించారు. మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. – సాక్షి నెట్‌వర్క్



చుంచుపల్లి: అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న జేఏసీ నాయకులు



టేకులపల్లిలో...



సింగరేణి(కొత్తగూడెం): మాట్లాడుతున్న భాస్కర్